



## భక్తులకు నిజరూపదర్శనం భాగ్యం కల్పించాలి

**- విశాఖ శ్రీశారదాపీఠం సనాతన ధర్మాన్ని అధునిక కాలానికి పున:నిర్మించే మహోత్తర కార్యక్రమం చేపడుతుంది : తాత్మానందేంద్ర సరస్వతీస్వామి**



**మహానంది, నవంబరు 27, ప్రభాతవార్త:** భక్తులకు నిజరూపదర్శన భాగ్యం కలి ్పంచాలని విశాఖ ఉత్తరాధికారి శ్రీతాత్మానందేంద్రస్వామి అన్నారు. ఆదివారం ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది దర్శనార్థం వచ్చారు. ఆలయదర ్శనానికి వచ్చిన ఆయనకు ఆయన చైర ్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డ, ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశీర్వచనం, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం విశాఖ ఉత్తరాధికారి మాట్లాడుతూ విశాఖ శారదాపీఠం సనాతన ధర్మాన్ని అధునిక కాలానికి పున:నిర్మించేందుకు మహోత్తర కార్యక్రమం చేపడుతుందని ఆయన అన్నారు. మహానంది దేవస్థానంలో అభిషేక సమయంలో నిజరూపదర్శనం జరుగుతూ ఉంటుంది. మిగిలిన సమయంలో కూడ నిజరూపదర్శన భాగ్యం కలి ్పంచాలని ప్రత్యక్షంగా నిజరూ౦ దర్శనం చేసుకుంటే వచ్చే ఫలితం మరింత ఎక్కువగా ఉంటుందని స్వామి అన్నారు. పంచారామ క్షేత్రాల్లో అనేక ద్రవ్యాలు, పాలు, నీళ్ల పంచామృతాలతో అభిషేకాలు చేసి విగ్రహాలు అరుగుదల స్థితిని మనం చూస్తు న్నాం కెమికల్స్ కూడ ఆవిగ్రహాల సి ్థతిని మరింత దిగజార్చేపరిస్థితి తీసుకువచ్చాయ న్నారు. సమాజంలో కాలనుగుణంగా ధర్మం నిర్వర్థించబడుతుండాలని పర్యటన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈయాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం హైందవ సంస్కృతికి ప్రతిఒక్కరు అచరించాలి, సనాతన ధర్మాని ప్రతిఒక్కరు పాటించాలని ఆయన తెలపారు. కార్యక్రమంలో ఆలయ ఎఇఓ మధు, ట్రస్ట్‌బోర్డు మెంబర్లు పుల్లయ్యయాదవ్,

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న.. ఏపి హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్27, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి దూపాల వెంకటరమణ శ్రీశైలంకు మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు. కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ సహయ కార్యనిర్వహణాదికారి మోహన్, ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావు అర్చకస్వాములు సంప్రదాయ బద్ధంగా సాదర స్వాగతం పలికారు. తదుపరి వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకు న్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం ఆదికారులు శేషవస్త్రలతో సత్కరించి, లడ్డూప్రసాదాలు అందజేసారు.



## ప్రేమికులపై ముగ్గురు వ్యక్తులు దాడి..!

**- మోటార్‌బైకును అడ్డగించి బంగారు అపహరణ**

**నంద్యాల క్రైం, నవంబరు 27, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణ శివారులోని ఎల్‌కెఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రేమజంటను శనివారం రాత్రి ముగ్గురు యువకులు అటకాయించి, కత్తులు చూపించి బెదిరించి బంగారు అభరణాలు దోపిడి చేశారు. ప్రేమికులు ఇద్దరు పాణ్యం నుంచి నంద్యాల వైపు వస్తు ఒకహోటల్‌లో భోజనం చేసి తిరిగి బైకుపై వస్తుండగా ముగ్గురు యువకులు బైకును వెంబడించారు. ఫంక్షన్‌హాల్ సమీపంలో బైకును నిలిపి యువతిమెడలోని గొలుసు, ఉంగరం అభరణాలు లాక్కొని వెళ్లిపోయారు. సంఘటన స్థలంలో ప్రేమికుడు పెద్ద పెద్ద కేకలు వేయడంతో దారినపోయే వారు, వాహనదారులు సంఘటనస్థలానికి చేరుకోవడంతో ముగ ్గరు యువకులు పరార్ అయ్యారు. ఈసంఘటనపై సామాజికి మాధ్యాలలో హాల్‌చల్‌చే యడంతో ఒక్కసారి పట్టణంలో చర్చనీయాంశమైంది. ఈమేరకు పోలీసులు కేసు నమోదుచేసుకొని విచారణ చేస్తు న్నట్లు తెలిసింది

## • కూతవేటు దూరంలో ప్రభుత్వ వైద్యశాల ఉన్నా..

## ప్రభుత్వ వైద్యం సామాన్యుడికి అందని ద్రాక్షనే..!?

**ఆదోని, ప్రభాతవార్త :**

**పట్టణంలోని 23వ వార్డు శంకర్‌నగర్‌లో అర్బన్ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్యుడికి వేలాపాలా లేకుండా పోయింది. ఎప్పుడొస్తాడో.. ఎప్పుడెలతాడో..అసలు వస్తాడో.. రాడో.. కూడా ఆసుపత్రి సిబ్బంది దగ్గర కూడా సరైన సమాచారం ఉండదు. వైద్యం కోసం రోజు వచ్చే చుట్టుపక్కన వార్డుకు సంబంధించిన వందలమంది ప్రజలు, రోగులు డాక్టరు కోసం చూసిచూసి విసిగివేసారి వెనుదిరగవలసిందే తప్ప ఆ డాక్టర్ బాబు ఆచూకి మాత్రం కనిపించదు. అదేమిటంటే ఇది నా ఆసుపత్రి నా ఇష్టం చేతనైతే డబ్బులు పెట్టుకుని ప్రైవేటు వైద్యం చేయించుకోండని అంటాడు. ప్రభుత్వ వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పురోగతి చేస్తూ ప్రతి గ్రామానికి విలేజ్ క్లినిక్‌ల పేరుతో ఎన్నో క్లినిక్‌ల నిర్మాణాలు చేపట్టి అందులో వైద్యులు ఉండేలా ప్రతిపాదనలు తీసుకొస్తుంటే ప్రభుత్వ వైద్యులలో కొందరు చేస్తున్న గైర్హాజరు,నిర్లక్ష్యాలకు ఎంతోమంది ప్రజలు జబ్బులు,వ్యాధులతో సతమతమవుతున్నారు.**

2లో




# ఓ డాక్టరు సారూ.. ఎప్పుడు వస్తారు..!

## ఇదేమి కర్మ కార్యక్రమాన్ని.. ప్రజల్లోకి తీసుకెళ్ళాలి - గౌరు

**నందికొట్కూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇదేమి కర్మ నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళేందుకు సిద్ధం కావాలని నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం అల్లూరులోని నంద్యాల పార్లమెంట్ టి.డి.పి.ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో మండల కన్వీనర్లు, క్లస్టర్, కో-ఆర్డినేటర్లు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా గౌరు మాట్లాడుతు రాష్ట్రంలో వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజలలో అసంతృప్తి పెరిగిపోయిందని, అన్ని వ్యవస్థలను భ్రస్తుపట్టించారని నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యావసర ధరలు, కరెంటు సమస్య, మద్యపానం, మారకద్రవ్య సమస్య, కుంటుపడిన అభివృద్ధి, ఇసుక మాఫియా, అవినీతి, మహిళలకు భద్రత, ధుర్భరమైన రోడ్లు, తాగునీటి సమస్య, నిధుల ధుర్వినియోగం, నిలకడలేని పాలనతో ప్రజలు విసుగు చెందారని ప్రతి నోటా ఇదేమి కర్మ అనేలా ప్రజలలోకి తీసుకెళ్ళాని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి.నాయకులు వీరం ప్రసాద్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# పరిచయం ఉంటేనే పనులు..!

- పరిచయం లేకుంటే ప్రజలను తిప్పటం కాయం..
- పైసలిస్తే ప్రభుత్వ నిబంధనలు తప్పుకుంటాయా..
- ఎంక్వయిరీ పేరుతో.. కాలయాపన చేస్తున్న విఆర్వో..
- పొలం బోరుకు విద్యుత్ కనెక్షన్ కావాలంటే వాల్టాపత్రం కావాల్సిందే అన్న విద్యుత్‌శాఖ..
- రెవిన్యూలో వాల్టాపత్రం ఇవ్వమంటున్న సిబ్బంది....
- ప్రభుత్వ నిబంధనలు పవర్ ఉన్నోడికి పనికిరావా?
- సామాన్యుడికి మాత్రమే ప్రభుత్వ నిబంధనలా?

2లో

**కర్నూలు క్రైం, నవంబరు 27, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో ప్రజలకు న్యాయం దొరకాలంటే చాల కష్టమే ప్రభుత్వ నిబంధనలు పేదోడికి ఒకరకంగా వర్తిస్థాయి, దనికుడికి మరోరకంగా వర్తిస్థాయి. ప్రభుత్వ ఉన్నత కొలువుల్లో ఉన్నవారికి ఒకరకంగా వర్తి స్థాయి. ఇది ప్రస్తుత సమాజం యొక్క పనితీరా? ఏ గ్రామంలోనైనా ప్రభుత్వం నుంచి పథకాలు లబ్ధిపొందాలి అన్న చివరి వరకు గుర్తింపు పొందాలి అన్న స్థానిక అధికార పార్టీ నాయకులదే హవా. వారిని కాదంటే నరకమే తప్ప న్యాయం జరగదు. ఇది ప్రస్తుత సమాజం తీరు. అధికార పార్టీ నాయకులకు మాత్రం ఏశాఖకు సంబంధించిన ప్రభుత్వ అధికారి అయినా వత్తాసు పలుకుతాడు అది అధికారం యొక్క బలం. రెవిన్యూశాఖకు వస్తే కార్యాలయాల చుట్టు క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్ల కొరకు కూడ పనులు మానుకొని పదిసార్లు తిరగాల్సి న పరిస్థితి కర్నూలు రూరల్ ఎమ్మార్వో అఫీసు నందు పుష్కలంగా జరుగుతుందని బహిరంగంగా చర్చించుకుంటు న్నారు. సంబంధిత గ్రామాల అధికార నాయకుల నుండి సపోర్టు లేకుండా రెవిన్యూశాఖకు వస్తే చెవులు కొట్టుకుంటు తిరిగి వెళ్లాల్సి న పరిస్థితి ఈకార్యాలయంలో నెలకొంది. రెవిన్యూ సిబ్బంది న్యాయానికి న్యాయం చేయడానికి ప్రజలకు ముప్పు తిప్పలు పెడుతున్నట్లు కర్నూలు రూరల్ గ్రామాల ప్రజలు అవేదన చెందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పరిచయాలు ఉంటే రెవిన్యూశాఖలో పనులు చక చకా పరుగెత్తుతాయ్ అనేది జగమెరిగిన సత్యంగా కనబడుతుంది.

## నిరుపేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి జగన్..!

**- బాలుడి చికిత్స కోసం రూ.11లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి : మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆలూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉప్పర రవి తండ్రి శ్రీనివాసులు మాట్లాడుతూ తమది ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో నివసిస్తున్నామన్నారు. తమ కుమారుడు రవికి అప్లాస్టిక్ అనిమియా అనే ప్రాణాంతక వ్యాధితో భాదపడుతున్నాడని తెలిపారు. చికిత్స చేయించుకునేందుకు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమది నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స చేయించుకునే స్తోమత లేకపోవడంతో తమ ఆవేదన వర్ణణాతీతంగా మారిందన్నారు. తమ కుమారుడికి ప్రాణబిక్ష పెట్టండని తల్లిదండ్రులు వైద్యుల చుట్టూ ప్రదక్షిణలు చేశామన్నారు. చికిత్స కోసం రూ.14లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారన్నారు. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న తమ గురించి మంత్రి జయరాం ఆరాతీసి వెంటనే తమ కుమారుడి చికిత్స కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి మంత్రి జయరాం తీసుకెళ్లారన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి జగన్ బాలుడి చికిత్స కోసం రూ.11లక్షలు మంజూరు చేశారన్నారు. అందుకు సంబంధించిన పత్రాన్ని బాలుడి తల్లిదండ్రులకు మంత్రి జయరాం ఆదివారం అందచేశారు. తమ కుమారుడి వ్యాధి గురించి ప్రత్యేక చొరవ తీసుకుని సిఎం దృష్టికి తీసుకెళ్లి సిఎం సహాయ నిధి తమకు అందచేసిన మంత్రి గుమ్మనూరు జయరాంకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అర్థగేరి శ్రీనివాసులు, నాయకులు వెంకటేష్, రాముడు, రంగనాథ్, నాయకులు పాల్గొన్నారు.



## అక్రమ డిప్యూటేషన్.. విద్యార్థులు పరేషన్..!

- దేవరబెట్ట నుండి కర్నూలు ఎస్ఎస్ఎకు డిప్యూటేషన్‌పై వెళ్లిన టీచరమ్మ..
- ఆ పాఠశాలలో ఒకే ఒక్కడు..నాడు-నేడు కింద ఎంపికైన బడి..
- నాడు-నేడు పనులు ఒకవైపు..పాఠశాల నిర్వహణ మరోవైపు..
- హెచ్ఎంకు తెలియకుండా టీచరమ్మ రిలీవ్ చేసిన ఎంఈవో..
- కోసిగి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంఈవో..



**" రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగనన్న నేతృత్వంలో విద్య పట్ల ఎంతో నిబద్ధత కలిగి ప్రతి ఒక్కరు చదువుకోవాలని అమ్మఒడితో పాటు విద్యార్థులకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంది.. దీంతో ఏకోపాధ్యాయుల పద్ధతికి స్వస్తి పలికారు.. చిన్న పాఠశాల అయినప్పటికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా జీవోలను జారీ చేసింది.. అయితే కోసిగి మండలంలో మాత్రం దీనికి విరుద్ధంగా విద్య వ్యవస్థ అస్థవ్యస్థంగా మారిందని చెప్పవచ్చు.. అక్రమంగా డిప్యూటేషన్‌ల పర్వం కొనసాగుతోంది.. కర్నూలు నుండి కోసిగికి తిరుగుతున్న ఒక టీచరమ్మను కర్నూలు ఎస్ఎస్ఎకు డిప్యూటేషన్ వేయడంపై పలు విమర్శలకు దారితీసింది"...**

**కోసిగి, నవంబరు 27, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాకు పశ్చిమ ప్రాంతమైన కోసిగి మండలంలో అక్షరాస్యత తక్కువగా ఉందని రాష్ట్రస్థాయితో పాటు దేశస్థాయిలో పేరు ఉంది.. ఇలాంటి చోట ఉపాధ్యాయులను తీసి అక్రమంగా డిప్యూటేషన్ వేయడంతో కోసిగి మండలం పట్ల విద్యాధికారికి ఉన్న అంకితభావం తేటతెల్లమవుతోంది.. కోసిగి మండల పరిధిలోని దేవరబెట్ట గ్రామ ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 తరగతులకు సంబందించి సుమారు 55 మంది విద్యార్థులు ఉండగా ఈ పాఠశాలకు ఇద్దరు టీచర్లను ప్రభుత్వం నియమించింది.. దేవరబెట్ట గ్రామం మండల కేంద్రమైన కోసిగికి 6 కిలోమీటర్లు దూరంలో ఉంది.. ఈ పాఠశాలకు ఒక మహిళా ఉపాధ్యాయిని కర్నూలు నుండి ఈ పాఠశాలకు రోజు వచ్చేది.. కానీ తాను తిరగడానికి ఇబ్బంది కరంగా ఉందని తనను కర్నూలుకు మార్చాలని పలువురిని కోరింది.. కాగా ఇద్దరు ఉన్నచోట ఒకరిని పంపరాదనే నిబంధనను ఎంఈవో తుంగలో తొక్కి జిల్లా కేంద్రానికి సుమారు 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరబెట్ట పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయు రాలికి డిప్యూటేషన్ అనుమతి ఇవ్వడం జరిగింది.. కాగా సమగ్ర శిక్షా అభియాన్‌లో డిప్యూటేషన్‌కు అవసరమున్న ట్లయితే జిల్లా కేంద్రానికి సమీపంలో 10 లేదా 15 కిలో మీటర్ల పరిధిలో ఉండే పాఠశాలల నుండి టీచర్‌ను డిప్యూటేషన్ వేయవచ్చు, లేదా పాఠశాలలో ముగ్గురు కంటే అధికంగా టీచర్లు ఉన్నట్లయితే కూడా డిప్యూటేషన్ వేసేందుకు వీలుంటుందని విద్యాశాఖ నిబంధనలు ఉన్నాయి.. అయితే ఇక్కడ అంటే కోసిగి మండలంలో మాత్రం ఇవ్వన్నీ పక్కకు పెట్టి ఎంఈవోగా వచ్చిన కర్నూలు వాసి ఈ మహిళా ఉపాధ్యాయురాలికి డిప్యూటేషన్ కల్పించడంపై పలువురి విమర్శలకు దారి తీసింది. అంతేకాక డిప్యూటేషన్ వేసే ముందు కనీసం సంబందిత పాఠశాల హెచ్ఎంకు కూడా సమాచారం ఇవ్వ లేదని తెలుస్తోంది..అలాగే డిప్యూటేషన్‌కు వెళ్లే ముందు రోజు ఆ మహిళా ఉపాధ్యాయు రాలు సెలవు పెట్టినట్లు తెలుస్తోంది..

2లో

## శ్రీ రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**మంత్రాలయం, నవంబర్ 27, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. నిత్యపూజల్లో భాగంగా స్వామివారికి సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పంచామృ తాభిషేకం, మహా మంగళ హారతి, ఊంజలసేవ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం మూలరాములకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తులమధ్య చెక్క, వెండి, స్వర్ణ రథాలపై ఉంచి ఊరేగించారు. ఈ పూజల్లో ఏపి నుండేకాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అవయవదానంతో ప్రాణదానం

**కర్నూలు మున్సిపల్, నవంబరు 27, ప్రభాతవార్త:** అవయవదానమంటే ప్రాణదానమేనని నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. అదివారం ఏపీ జీవన్‌ధాన్ అధ్వర ్యంలో కిమ్స్ ఆసుపత్రి వారి సహకారంతో జాతీయ అవయవధాన దినోత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రాజ్‌విహార్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం సునయన అడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సూపరింటెండెంట్ నరే ంధ్రనాధ్‌రెడ్డి, జనరల్ మెడిసిన్ ప్రొఫెషనల్ శ్రీరాములు, జీవన్‌ధాన్ రాష్ట్ర కో-ఆర్డి ్టనేటర్ డా.రాంబాబు, కిమ్స్ ఆసుపత్రి సిబ ్బంది డా.జి.సుధాకర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు



## మా చెంచులకు ఇంటి స్థలం పట్టాలు ఇవ్వండి సామి..

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్27, ప్రభాతవార్త :** ఆదిమజాతి చెంచు గిరిజన బిడ్డలమైన మా చెంచులకు ఇంటి స్థలం పట్టాలను ఇవ్వండి సామి అని అదికారులను వేడుకుంటు న్నారు. శ్రీశైలం మల్లన్న చెంత మాణిక్యమ్మశెల చెంచు గూడేములో రమారమి ఏండ్ల తరబడి ఈ గూడేంలో నివాసం ఉంటున్న మా సమస్యలను పట్టించుకునే నాధుడే కానరావడం లేదని అడవి బిడ్డలు తమ గోడును వెల్లబోసు కుంటున్నారు. ఈ గూడేంలో సమారు 40 చెంచు కుటుంబాలు నివాసముంటున్న ఇప్పటి వరకు ఒక ఇంటి స్థలం పట్టా కూడా తమకు ఇచ్చిన ఆదికారి కాని, నాయకుడు కాని లేదని చెంచులు వాపోతున్నారు. చెంచుల అభివృద్ధికి పాటుపడుతున్నామని చెప్పున్న ప్రభుత్వాలు, వాటిని అములు పరుస్తున్నామని చెప్పున్న అదికారులు కనీసం ఇంటి పట్టాకు కూడా నోచుకోకుండా ఈ చెంచు గూడేంలో నివాసం ఉంటున్నామంటే అదికారులు రాసుకునే కాగితాల్లోనే అబివృద్ధి అనే పధం ఉంది కాని అచరణలో ఎంత సూన్యంగా ఉందో మా చెంచు గూడేంను సందర్శిస్తే ఇట్టే అర్థం అవుతుందని చెంచులు అరోపిస్తున్నారు. 2005 అటవి హక్కుల చట్టం క్రింద ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మాణిక్యమ్మ సేల చెంచులు అధికారులకు ఎన్నిమార్లు అభ్యర్థనలు చేసిన పలితం శూన్యంగా ఉందని పేర్కంటున్నారు. మా చెంచుల అబివృద్ధికి అటవిశాఖ ఎంతమాత్రం సహకరిస్తుందో అనేది చూస్తే చెంచులకు ఇవ్వాల్సి న ఇంటి పట్టాలను ఇవ్వకుండా కాలయాపాన చేయడమే ఇందుకు నిదర్శనం అని మాణిక్యమ్మశెల చెంచు గూడేం వాసులు అంటున్నారు. పాలకులు, అదికారులు మారుతూ పోతున్నారే తప్ప మాబ్రతుకులకు కనీసం ఇంటి పట్టాను ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేయాలనే వారు కానరాక పోవడం బాధకరం అని విన్నవించుకుంటున్నారు. అటవిశాఖ ఉన్నతాదికారులు ఇప్పటికైన స్పందించి తమ వద్ద ఉన్నా ఇంటి స్థలం పట్టాలకు సంబందించిన దస్త్రాలను వెలికితీసి చెంచులకు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని చెంచులు కోరుతున్నారు.



# రూ.2.50లక్షల విలువ చేసే బియ్యం అనాధలకు పంపిణీ

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్,నవంబర్27,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు కీ.శే.లు బీసీ గుర్రెడ్డి,బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం తమ తనయుడు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అనాధశ్రమానికి రూ.2.50లక్షల విలువచేసే నంద్యాల సోనా బియ్యాన్ని ఆదివారం పంపిణీ చేయడం జరిగింది.తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ గ్రామంలో నెలకొల్పిన అమ్మనాన్న అనాధల పుణ్యక్షేత్రానికి ఆదివారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్,ఉమ్మడి జిల్లా మాజీ టెలికాం అడ్వయిజర్ కమిటీ మెంబర్ అయిన బీసీ రాజారెడ్డి వంద ప్యాకెట్లు(5టన్నులు) రూ.2.50 లక్షల విలువచేసే నంద్యాల సోనా మసూరి బియ్యాన్ని అమ్మనాన్న అనాధశ్రమానికి ఉచితంగా పంపడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఈ అనాధశ్రమం గురించి దినపత్రికలలో చూసి స్పందించి ఈ అనాధశ్రమాన్ని సందర్శించడం జరిగిందన్నారు.ఈ అనాధశ్రమాన్ని నిర్వహిస్తున్న గట్టు శంకర్ ఎవరులేని నిర్భగ్యులు, రైల్వేస్టేషన్,రోడ్ల పైన పిచ్చివారిగా తిరుగుతున్న వారిని,మతిస్థిమితంలేనివారిని చేరదీసి సుమారు 550మంది ఈ అనాధశ్రమంలో వారికి సపరిచర్యలు చేస్తూ వారిని తిరిగి మాములు మనుషులను చేస్తూ వారి బాగోగులను చూస్తున్న నేపథ్యంలో ఈ అనాధశ్రమంలో ఉన్న వారికి ఏదో ఒక విధంగా సహాయం చేయాలని తలంచి వారికి బియ్యం పంపడం జరిగిందని ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి తెలిపారు.ఈ అనాధశ్రమంలోని వారిని చూస్తూ ఎంతో బాధకలిగిందన్నారు.మానవసేవే మాధవసేవని మన కళ్లముందు నిర్భగ్యులను, మతిస్థిమితంలేనివారిని చేరదీసి వారికి పెరిగిన జుట్టును కత్తిరించి,వారికి స్నానం చేయించి,వారికి దుస్తులను వేసి మాములు మనుషులుగా చేసి అనంతరం వారికి సమయానికి భోజనం పెడుతూ వారి సేవలలో పరమాత్ముడి సేవ ఉందని ఆలోచించి నిస్వార్థ సేవ చేస్తూ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న గట్టు శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కావునా ప్రతిఒక్కరు తోటి వారికి సహాయపడాలని ఈ మేరకు బీసీ రాజారెడ్డి పిలుపునిచ్చారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ బీసీ కుటుంబం ఎల్లవేళలా పేదవారికి అండగా ఉంటుందని అందులో భాగంగానే ఒక దినపత్రికలో చూసి అనాధశ్రమానికి బియ్యం పంపిణీ చేయడం జరిగిందని టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. అలాగే బీసీ రాజారెడ్డి భవిష్యత్‌లో కూడా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ఆకాక్షించారు.టీడీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అత్తార్ జాహీద్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో కూడా బీసీ రాజారెడ్డి తమ తల్లిదండ్రులైన బీసీ గుర్రెడ్డి,బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని అదే విధంగా ఈ రోజు తెలంగాణకు చెందిన అనాధశ్రమానికి రూ.2.50 లక్షల విలువచేసే బియ్యాన్ని అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.అదే విధంగా భవిష్యత్‌లో ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య,టీడీపీ యువనాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,టీడీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అత్తార్ జాహీద్ హుస్సేన్, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీంబాబు,షబ్బీర్, రమణ, నరసింహారెడ్డి, నాగేశ్వరరెడ్డి,టిప్‌టాప్ కలాం,నుశి విషువర్ధన్‌రెడ్డి,మహేశ్వరరెడ్డి, మద్దిలేటిరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి,వెల్‌కామ్ ఫోటోస్టూడియో అల్తాఫ్‌లతోపాటు పట్టణంలోని టీడీపీ ప్రముఖులు,బీసీ కుటుంబ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 'రక్తదాన శిభిరానికి విశేష స్పందన ..'

**- హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయమన్న వక్తలు**



**కొలిమిగుండ్ల, నవంబరు 27, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఏర్పాటుచేసిన రక్తదాన శిభిరానికి దాతల నుండి విశేష స్పందన లభించింది. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించిన ఈ శిభిరంలో సుమారు 70మంది యువకులు తమ రక్తాన్ని దానంచేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఎస్ఐ రమేష్‌రెడ్డితో పాటు కానిస్టేబుల్ మహాబూబ్‌వలి, పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిభిరాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, తమ సేవా గుణాన్ని చాటుకుంటున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులను పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ బ్లడ్ బ్యాంక్ వైద్య బృందం, వైసీపీ నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, తెలుగు పండిట్ వైవిఎస్ నారాయణరెడ్డి, హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీరాములు, శివారెడ్డి, మహేష్, మురళి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం

**పత్తికొండ,నవంబరు 27,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఫీల్డ్ అసిస్టెంటలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు అందకపోవడంతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు చెల్లించకుండ వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. జిల్లాలో కొన్ని మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు మంజూరు చేయాలని వారు కోరారు.

# గ్రామాల్లో ఎక్కడా అభివృద్ధి లేదు..

**ఆస్పరి,నవంబరు 27,ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాలకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మూడేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని సిఎం జగన్,వైసిపి ఎమ్మెల్యేలు,మంత్రులు సమావేశంలో చెప్పుకుంటారే తప్ప అభివృద్ధి మాత్రం ఎక్కడా జరగలేదన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్కడ చూసినా మురుగునీరు రోడ్లపైనే నిల్వ వుండడంతో పారిశుద్ధ్యం పేరుకుపోయిందన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు ఉన్నా డ్రైనేజీల పరిస్థితి అంతంతమాత్రమే ఉందన్నారు. పలు గ్రామాల్లో డ్రైనేజీలు,రోడ్ల అభివృద్ధిపై ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ సమస్య వుండడంతో ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు. గ్రామాల్లో కార్మికులచే ఎప్పటికప్పుడు కాలువలను శుభ్రం చేయించాలన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని పంచాయతీ కార్యాలయంలో బ్లీచింగ్ పౌడర్ ఉందో..లేదో..కూడా తెలియదన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత గాలికి వదిలేశారని ఇప్పటికైనా అధికారులు,సర్పంచ్‌లు గ్రామాల్లో పరిశుభ్రత చేయించి ప్రజలను వ్యాధుల నుంచి కాపాడాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# రైతుల భవిష్యత్తుకు రక్షణ కల్పించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య**

**ఆస్పరి,నవంబరు 27,ప్రభాతవార్త:** రైతుల భవిష్యత్తుకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అన్నారు. ఆదివారం రామతీర్థంలో సిపిఐ మండల సమితి సమావేశాన్ని మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో రైతుల వ్యవసాయ రంగ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రైతులకు,వ్యవసాయ రంగానికి మంచి భవిష్యత్తు ఉండాలంటే రక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఖరీఫ్ సీజన్ లక్షల ఎకరాల్లో పంటల చేతకు రాలేదని,నకిలీ పత్తి విత్తనాల వల్ల రైతులు ఎకరాకు రూ.లక్ష దాక నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, జిల్లా వ్యవసాయాధికారులు జిల్లాలో పంటలు బాగా పండాయని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బ్యాంకు రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబరు 16నుండి 20వ తేదీ వరకు ఏపి రైతుసంఘం,ఏఐకెఎస్,సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టబోయే రైతురక్షణ కాలినడక యాత్ర జిల్లాలో మద్దికెర,ఆదోని,మంత్రాలయం, కటారికొండ వరకు వుంటుందన్నారు. 20న కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని రైతులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు ఆంజనేయ, బ్రహ్మయ్య,ఉరుకుందప్ప,శివన్న,దస్తగిరి,ఉపసర్పంచ్ వెంకటేష్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మన్న,రమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వర్,మండల కార్యదర్శి యువరాజు,ఆయా గ్రామాల శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా భక్తకనకదాసు జయంతి వేడుకలు

**మద్దికెర,నవంబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కురువ సంఘం ఆధ్వర్యంలో భక్తకనకదాసు 535వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,సిపిఐ రామచంద్రయ్య,మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప, అగ్రహారం సర్పంచ్ విజేయుడులు మాట్లాడుతూ భక్తకనకదాసు వేడుకలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో ఈ వేడుకకు రావడం జరిగిందన్నారు. అన్నిరంగాలలో అత్యున్నత హోదాలో కురువ కులం వారు ఉండేందుకు ప్రతి కుటుంబంలో పెద్దలు పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించాలన్నారు. ప్రతిఒక్కరు ఆర్థికంగా,రాజకీయంగా సంఘంలో మన యొక్క ప్రతిష్టను తెలియజేయాలన్నారు. సాయంత్రం పురవీధుల గుండా భక్తకనకదాసు చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌ప్రసాద్,దేవేంద్రప్ప, వార్డు మెంబర్ న్యాసరి లక్ష్మినారాయణ,టైలర్ హరి,గడ్డం రామాంజి,ముజ్జురు రామాంజి,రేవప్ప,కోలి లింగన్న,గడ్డప్ప,నాగన్న,నాగప్ప,శీను,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**దేవనకొండ,నవంబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణ నందు ఆదివారం స్థానిక వెంకట శివ మెడికల్ నిర్వాహకులు మధుయాదవ్ గౌడ్,ఆర్గనైజర్ సాయికుమార్‌ల ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల పిల్లల కొరకు నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. కర్నూలు అక్షయ బ్లడ్ బ్యాంక్ వారికి మండలంలోని పలువురు వ్యక్తులు స్వచ్ఛంధంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఇందులో ముఖ్యంగా యువత ఎక్కువగా రావడంతో మొత్తం 129మంది రక్తదానం చేసి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా అక్షయ బ్లడ్ బ్యాంక్ ఎండి గంగాధర్‌రెడ్డి, వైసిపి యువ నాయకులు శాంతికుమార్‌లు మాట్లాడుతూ రక్తదానం ప్రతిఒక్కరి నైతిక భాద్యత అని కరోనా విపత్కర పరిస్థితుల నుంచి రక్తదానం తగ్గుముఖం పట్టిందని అందువల్ల రక్తం దొరక్క చాలామంది ఇబ్బంది పడుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఇందులో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు అవుదామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల పిల్లల కొరకు మండలంలోని యువకులు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇలాంటి సమయాలలోనే మానవత విలువలు తెలుస్తాయి కాబట్టి రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరేష్,జగదీష్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సురేష్,నాగరాజు,ప్రతాప్, రామాంజి పాల్గొన్నారు.

# గురజాడ రచనలు దేశభక్తిని విద్యార్థులకు అలవర్చాలి

**నంద్యాల, నవంబరు 27, ప్రభాతవార్త:** నేటి విద్యార్థులకు గురజాడ రచనలు దేశభక్తి, సంఘసంస్కరణలు అనే అంశాలు విద్యార్థులకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లాశాఖ గ్రంధాలయ అధికారి రాదాబాయి అధ్యక్షతన జనవిజ్ఞాన వేదిక, ఐద్వా సంస్థ, సాహితీ స్రవంతి అధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించే కార్యక్రమానికి కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 30 తేదిన గురజాడ అప్పారావు వర్ధంతి సభను పురస్కరించుకొని స్వామి వివేకానంద అడిటోరియంలో సమాశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు గ్రీన్ సొసైటి కార్యాలయంలో తమ పేర్లను నమోదుచేసుకోవాలన్నారు. పోటీల కన్వీనర్ నీలం వెంకటేశ్వర్లు అధ్వర్యంలో హైస్కూలు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని అందరు విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఈఅవకాశాన్ని పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థానాలను వివరాలను అందజేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డా.నాగరాజు, పట్టణ కార్యదర్శి గోపాల్, సాహితీ స్రవంతి నాయకులు అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, నీలకంఠమాచారి, రఫీ, ప్రసాద్, మాబూబ్‌బాష తదతరులు పాల్గొన్నారు.

# మాలమల్లేశ్వరిస్వామికి విశేష పూజలు

**హొళగుంద,నవంబరు 27,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరిస్వామి,మనోహర స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. భక్తులు, మహిళలు ప్రతిమెట్టుకు టెంకాయ కొడుతూ,బండారు అంటిస్తూ,పూలు పెడుతూ,చిన్నపిల్లవాడు ఆడుతూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# రక్తహీనత కలిగిన వారికోసం ఉచిత రక్తదాన శిబిరం

**దేవనకొండ,నవంబరు 27,ప్రభాతవార్త :** రక్తహీనత కలిగిన వారి కోసం ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు వైసిపి యువ నాయకులు శాంతికుమార్ తెలిపారు. ఆదివారం దేవనకొండలోని పంచాయతీ బోర్డు ఆవరణలో తలసేమియా,రక్తహీనతతో రక్తహీనత కలిగిన వారి కోసం ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో వైసిపి యువ నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రతిఒక్కరి నైతిక భాద్యత అని కరోనా విపత్కర పరిస్థితుల నుంచి రక్తదానం తగ్గుముఖం పట్టిందని అందువల్ల రక్తం దొరక్క చాలామంది ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదని ఈ కార్యక్రమం నిర్వహించిన వీరేష్,మధుసూదన్ గౌడ్,సాయి,జగదీష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఇందులో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు అవుదామన్నారు. అలాగే రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీగిరిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్27,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు పి.సంతోష్ మరియు వారి బృందం,జనాగాం వారిచే ఆంద్రానాట్యం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గణనాయక పూజ,మహగణపతి,శివ కల్యాణం,గిరిజా కల్యాణం, తదితర గీతాలకు శ్రీ నిత్య,ఎం,శ్రీహిత,జాగృతి,సృజన తదితరులు నృత్యప్రదర్శ చేసారు.అలాగే రెండవ కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వర్లు,జనగాం మరియు వారి బృందం,వరంగల్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో విఘ్నా రాజం భజే,శివాష్టకం,శివస్తుతి,ఓం శివోహం,శివకలా్యణం తదితర గీతాలకు టి.హరిణి,ఎం.అన్విత,టి.దీప్తిశ్రీ,అపర్ణ తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఈనిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సంప్రదాయ నృత్యం,వాయిధ్య సంగీతం,భక్తిరంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# బ్రూస్‌లీ జయంతి సందర్బంగా అంధుల పాఠశాలలో అన్నదానం

**నంద్యాల హాస్పటల్, నవంబరు 27, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాత కరాటే యోధుడు, హాలివుడ్ నటుడు బ్రూస్‌లీ 82వ జయంతి సందర్భంగా నంద్యాల పట్టణంలో సెయింట్ లూకస్ అంధుల పాఠశాలలో జీత్ కోనేడో కరాటే అసోషియేషన్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కరాటే సంఘం అధ్యక్షులు, ఐఎంఎ రాష్ట్రశాఖ అధ్యక్షులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డా.రవికృష్ణ. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డా.అశ్వీని, సుధాకర్, అంధవిద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్రూస్‌లీ నిరుపేద కుటుంబం నుంచిపట్టుదలతో నిరంతర కృషిసేవతో ప్రపంచ ప్రఖ్యాతి పొందారని పేర్కొనారు. అంధ బాలబాలికలు తమకున్న లోపాన్ని గుర్తుచేసుకోని పొంగిపోకుండా అత్మవిశ్వాసంతో మనోనిబ్బరంతో బ్రేయిలీ లిపితో విద్యాభ్యాసం కొనసాగించి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీరికి ప్రభుత్వాలు స్వచ్ఛందసేవా సంస్థలు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. అంధుల పాఠశాలకు క్రికెట్ జట్టుకు అవసరమైన కిట్లను ఇస్తామని తెలిపారు. కరాటే సంఘం అధ్వర్యంలో అంధుల పాఠశాల బాలబాలికలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. సమావేశంలో చంద్రశేఖర్, చర్చల్, కరాటే మాస్టర్లు, రామకృష్ణ, వెంకటసుబ్బయ్య, రాజశేఖర్, నాగేంద్ర, పుష్పా, భరత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సుబ్రమణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలు ప్రారంభం

**మద్దికెర,నవంబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో మద్దమ్మ కుంట సమీపాన వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో షష్టి ఉత్సవాలు సోమవారం నుండి బుధవారం వరకు ఉత్సవాలు జరుగునని ప్రధాన అర్చకులు విజయప్రసాద్ యాదవ్ తెలిపారు. భక్తుల ఆరాధ్యదైవ్యం,కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతూ కోరిన కోర్కెలు తీర్చే దేవుడు,ఆరోగ్య ప్రధాత,సంతాన ప్రాప్తి శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 28,29,30తేదీల్లో షష్టి ఉత్సవాలు నిర్వహించడం కోసం సర్వం సిద్దం చేసినట్లు తెలిపారు. గత 11సం॥ల నుంచి మద్దికెర గ్రామంలో సుబ్రమణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం,పూజలు, కళ్యాణోత్సవం, రాహుకేతు,కుజ,గ్రహ,దోష నివారణ కోసం ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో స్వామి వారి చిత్రపటంతో పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం,సాంస్కృతిక కార్యక్రమాలు పౌరాణిక నాటక ప్రదర్శన ఇలా మూడురోజుల పాటు అత్యంత వైభవంగా స్వామి వారికి షష్టి పూజలు,యజ్ఞ హోమాలు నిర్వహిస్తూ వస్తున్నామని షష్టిపూజ కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు జిల్లా నలుమూలల నుంచి ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్నిఏర్పాట్లు చేశామన్నారు.

# వాహనాలు బహిరంగ వేలంపాట

**పత్తికొండ,నవంబరు 27,ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలీసులు సీజ్ చేసిన వాహనాలకు ఆదివారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్‌కౌశల్ ఆదేశాల మేరకు డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహనాల వేలంపాట నిర్వహించినట్లు పత్తికొండ అర్బన్ సిఐ మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దికెర,తుగ్గలి,జొన్నగిరిఇ, క్రిష్ణగిరి,వెల్దుర్తి,దేవనకొండ,పత్తికొండ మండలాలకు సంబంధించి ఆయా కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు వేలంపాట నిర్వహించామన్నారు. ఈ వేలంపాటలో 76వాహనాలకు వేలంపాట జరిగిందని జిఎస్‌టితో కలుపుకుని మొత్తం రూ.12,68,574లు వచ్చిందన్నారు. ఈ మొత్తాన్ని బ్యాంకుకు చలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్‌స్టేషన్‌ల స్టేషన్‌మాస్టర్లు పాల్గొన్నారు.

# నేటి నుండి మంత్రికి గ్రామంలో కార్తీక మాస ఉత్సవాలు

**ఆదోని రూరల్,నవంబరు 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మంత్రికి గ్రామంలో నేటి నుంచి కార్తీక మాస ఉత్సవాలు జరుగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28న సోమవారం తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు,పంచామృతాభిషేకం,ఆకుపూజతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే దేవాలయాన్ని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించడం జరిగిందని, సోమవారం రాత్రి నుండి ఉదయం వరకు ప్రత్యేక భజన కార్యక్రమాలు,29న మంగళవారం ఉదయం గ్రామంలోని అన్ని దేవాలయాల్లో ఆకుపూజ,నందికోలు సేవ,అభిషేకం,11గంటల నుండి గ్రామ చివర కొండల్లో వెలసిన శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ అవ్వకు కుంభోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. అన్ని కార్యక్రమాల్లో చుట్టుపక్కల గ్రామప్రజలు,భక్తులందరు పెద్దసంఖ్యలో పాల్గొని కార్తీక పూజ పండుగ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు,గ్రామపెద్దలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వెలుగోడు,నవంబర్ 27,ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఇది అభినంధనీయమని విజయవాడ అను గృప్ ఆఫ్ హాస్పటల్స్ ఎం.డి.డాక్టర్.రమేష్ అన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ వ్యాధులకు చెందిన 478 మంది వైద్యం నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 50 మందికి టు.డి.ఈకో పరీక్షలు, 35 మందికి ఎండోస్కోప్ పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరానికి నంద్యాల జ్యోతి ఫార్మా యజమానులు సుబ్రమణ్యం, రమేష్‌లు తమ వంతుగా రూ.70వేలు విలువ చేసే మందులు అందజేశారు. ఈ సంధర్భంగా ఎం.పి.పి.లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జయపాల్ మాట్లాడుతు వెలుగోడు పూర్వపు విద్యార్థుల సంఘం పేద విద్యార్థుల విద్యాభివృద్ది కోసం అలాగే క్రీడాభివృద్దికి, పాఠశాలలో మౌలిక వసతుల కోసం కృషి చేయడం హర్షణీయమని వారు కొనియాడారు. అనంతరం డా.రమేష్, డా.శ్రీదేవి, డా.ఫిలిప్స్,డా.పాండురంగారావులతో పాటు మందులు అందజేసిన వారిని శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థుల సంఘం అధ్యక్షులు జి.రామలింగారెడ్డి, కార్యదర్శి మక్బూల్‌బాష, కోశాధికారి సుల్తాన్‌హొహిద్దీన్, సహాయ కార్యదర్శి చంద్రమోహన్, కార్యనిర్వాహక సభ్యులు జయరామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నసురుల్లాఖాన్, జంబులయ్య, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్27,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి నంద్యాల వాస్తవ్యులు ఎస్.మురళీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లను దేవస్థానం పర్యవేక్షకులు రవికుమార్‌కు దాతలు ఆదివారంనాడు విరాళమును అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

# వాతావరణంలో వచ్చే మార్పుల పట్ల వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**- ఊపిరితిత్తుల ఉచిత వైద్యశిబిరం విజయవంతం**

**నంద్యాల, నవంబరు 27, ప్రభాతవార్త:** వాతావరణంలో వచ్చే మార్పుల కనుగుణంగా ప్రజల్లో ఈశీతాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ, గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సాయిబాబాజీ నర్సింగ్‌హోమ్‌లో నిర్వాహకులు డా.హరినాధ్‌రెడ్డి, డా.లక్ష్మిప్రసన్నల అధ్వర్యంలో ఊపిరితిత్తుల నిపుణులు డా.రవీంద్రనాధ్ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వందలాది శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారి సేవలు కొనియాడారు. రోగులకు అవసరమైన ఖరీదైన పరీక్షలు కూడ ఉచితంగా చేసి అవసరమైన మందులన్ని ఎన్నిరోజులు అవసరమైతే అన్నిరోజులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రతిఏడాది ఈఉచిత వైద్యశిబిరం నిర్వహణ ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.అనేక జబ్బులు ప్రాథమిక దశలో గుర్తించడానికి ఈశిబిరం తోడ్పడుతుందని తద్వారామంచి చికిత్స పొందడానికి అస్కారం ఉంటుందని పేర్కొన్నారు. శిబిరంలో దాదాపు 300 మంది రోగులకు ఊపిరితిత్తుల పరీక్షలు, గుండె స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. రూ.3 లక్షలు విలువైన మందులు పంపిణి చేశారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

# ముఖ అధారిత హాజరు తొలగించాలి

**- ఉపాధ్యాయులపై కక్షసాధింపు విడనాడాలి : ఎపీటిఎఫ్ జిల్లా**

**నంద్యాల విద్య, నవంబరు 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉపాధ్యాయులపట్ల కక్షసాధింపు దోరణి విడనాడాలని, అపరిస్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి డిమాండ్‌చేశారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఎపీటిఎఫ్ సబ్‌కమిటీ సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి శివయ్య అధ్వర్యంలో జరగగా రాష్ట్రకార్యదర్శి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలు అంటూ ఊరించి అదిగో ఇదిగో అనే పోకడలో ప్రభుత్వం వ్యవహరిస్తుందని రేషనలైజేషన్, పదోన్నతులు, బదిలీలు ప్రభుత్వం నిర్వహించకపోవడం దారుణమన్నారు. తక్షణమే షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ కరువు భత్యాలను పిఎఫ్ ఎపీజిఎల్ఐ మొత్తాలను చెల్లించాలన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలుచేయాలని డిమాండ్‌చేశారు. విలీన ప్రక్రియను అపాలని గత ఏడాది పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి తప్పుచేయకపోయినా ఉపాధ్యాయుల సస్పెండ్ ఎత్తివేయాలని వారిని విదుల్లోకి తీసుకోవాలని పాఠశాలల్లో అమలుఅయ్యే అనేక వ్యాపులను తొలగించి అవసరమైన కొత్త డివైజ్‌లను స్కూళ్ళకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో పూర్వ ప్రధాన కార్యదర్శి బాలనాగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు భాస్కర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, నౌమాన్ బాష, రాజా వుశేన్, సుందర్‌రావు, వీరేశ్వర్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీనివాసులు, మధు, మహమ్మద్ అనిఫ్, రామకృష్ణయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదానికి ప్రైవేట్ ఎలక్ట్రీషన్ గురి

**నంద్యాల క్రైం, నవంబరు 27, ప్రభాతవార్త:** నంద్యాల శివారులోని చాబోలు టెక్కె ప్రాంతంలో అదివారం జరిగిన విద్యుత్ ప్రమాదానికి యాసిన్ అనే వ్యక్తి గురయ్యారు. నంద్యాల తాలూక అర్బన్ పోలీస్‌స్టేషన్ పోలీసుల వివరాల ఇలా ఉన్నాయి. ప్రైవేట్ ఎలక్ట్రిషన్ చాబోలు-టెక్కె సమీపంలో ఎల్‌సి తీసుకొని పోల్‌ఎక్కి కరెంటు పనిచేస్తుండగా అవుతలి వ్యక్తి డిజె ఉశేన్ పోల్ టు పోల్ ఉద్యోగి కరెంటు అన్‌చేశారు. దీంతో పోల్‌పై ఉన్న యాసిన్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడిన యాసిన్‌ను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గతంలో ప్రసాద్ అనే వ్యక్తి ఇలాంటి ప్రమాదానికి గురయ్యాడు. కేవలం పోల్ టు పోల్ నిర్లక్ష్యం వల్యే ఈ ప్రమాదాలకు తావిస్తుందని అరోపణలు వచ్చాయి. మా కుమారుని ప్రమాదానికి గురిచేసిన పోల్ టు పోల్ ఉద్యోగిని డిజె ఉశేన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటన స్థలానికి విద్యుత్ అధికారులు వెళ్లారు. యాసిన్ తల్లిదండ్రులు నంద్యాల తాలూక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదుచేశారు. కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్.బోయినపల్లి హైస్కూల్‌లో పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**-13 సంవత్సరాలకు ఒక్కటైన పూర్వపువిద్యార్థులు**

**వెల్దుర్తి,నవంబర 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆదివారం పదోతరగతి 2008-09వ బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు.దాదాపు 13 సంవత్సరాల తర్వాత వారు ఒక్కటయ్యారు.ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన గురువులను,గ్రామపెద్దలను ఈ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా ఆహ్వానించారు.వారికి పూలతో స్వాగతం పలికారు.గ్రామపెద్దలను,గురువులను శాలువ,పూలమాలలతో సన్మానించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో గురువులు,గ్రామపెద్దలు మాట్లాడుతూ మీరు మీ తోటి మిత్రులు ఇబ్బందులు పడుతుంటే వారికి సాయం చేయాలన్నారు.సమాజంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లకుండా సేవాకార్యక్రమాలు చేస్తూ,ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు.పెద్దల పట్ల గౌరవంగా వ్యవహారించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు నర్సింగ్ కాంతారెడ్డి, హెచ్‌ఎం జంబులన్న,ఉపాధ్యాయులు రామచంద్రుడు,శర్మ,పద్మావతి,సుచ్చరిత,ఉమామహేశ్వరి,అప్సబేగం తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం, శ్రీశైలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ఉద్యోగ ప్రకటన (2వ పిలుపు)

ఆర్.సి.నం.ఎ7/5093/2021, తేది.19.11.2022

| క్రమ సంఖ్య | వివరములు | కావలసిన వారి సంఖ్య | అర్హతలు | వేతనము |
| --- | --- | --- | --- | --- |
| 1. | సహాయ సంపాదకుడు | 1 (ఒకరు) | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యములో ఎం.ఏ. ఉత్తీర్ణత, అదనపు అర్హతలు అనగా సంస్కృతములో ఎం.ఏ - ఉత్తీర్ణత పొందినవారికి, ఆధ్యాత్మిక రచనలను చేసిన వారికి అదేవిధంగా పత్రిక రంగములో అనుభవము గల వారికి ప్రాధాన్యత యివ్వబడును. అభ్యర్థి వయసు 35 సంవత్సరములు మించి ఉండకూడదు. | 21,500/- (Excluding GST+SC) |

శ్రీశైల దేవస్థానముచే నిర్వహించబడుచున్న శ్రీశైల ప్రభ ఆధ్యాత్మిక మాస పత్రిక యందు పనిచేయుటకు ఆధ్మాతిక భావాలు గల హిందూ మతమునకు చెందిన అభ్యర్థులను ఏజెన్సీల ద్వారా మాత్రమే అనుమతించబడును.

తేది.29.11-2022 నుండి www.apeprocurement.gov.in (or) www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

**ఎస్.లవన్న**, ఎం.ఏ., బి.ఎడ్,ఎల్.బి.,
డిప్యూటి కలెక్టర్ మరియు
కార్యనిర్వహణాధికారి

# లైన్‌మెన్‌పై విజిలెన్స్ అధికారుల చేపట్టిన విచారణ ఏమైంది..

## - రైతులను వేధిస్తున్న లైన్‌మెన్‌కు పైఅదికారి అండ..?

**కోసిగి, నవంబరు 27, ప్రభాతవార్త :** ప్రతి పనికి పైసాలు ఇస్తేనే పనులు చేస్తుండడంతో పాటు రైతుల పొలాలకు ఉంటున్న విద్యుత్ సరఫరాను తొలగిస్తూ డబ్బుల కోసం అసిస్టెంట్ లైన్‌మెన్ వేదించడంతో రైతులు, అసిస్టెంట్ లైన్‌మెన్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్న నేపథ్యంలో స్పందించిన ట్రాన్స్‌కో జిల్లా విజిలెన్స్ అధికారులు అసిస్టెంట్ లైన్‌మెన్ వెంకటరమణపై విచారణ చేపట్టారు..కాగా విచారణ చేపట్టి సుమారు నెల రోజులు దాటుతున్నా ఇంతవరకు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. దీంతో ఈ లైన్‌మెన్ తనను ఎవ్వరు ఏమి చేసుకోలేరని ఇంకా రైతులను డబ్బుల కోసం వేధించడం మొదలు పెట్టినట్లు రైతులు వాపోతున్నారు.. తమ పొలాలకు సంబందించి ఏదైన పని చెప్పితే డబ్బులు ఇవ్వనిదే పని చేయడం లేదని, ముఖ్యంగా తాము పలుమార్లు డబ్బులు ఇచ్చినప్పటికి అసిస్టెంట్ లైన్‌మెన్ తమను వేధిస్తూ తమ మోటార్లుకు ఉన్న విద్యుత్ తీగలను తొలగించి విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం జరిగిందని తెలిపారు..పంటలు చేతికొచ్చే సమయంలో ఇలా విద్యుత్‌ను తొలగించడంతో పంటలకు నీరు లేక ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసారు..తాము రైతులందరు కలసికుని డబ్బులు జమచేసి ఇచ్చినప్పటికి అవి సరిపోవని, ఇంకా ఇవ్వాలంటూ లేదంటే మీ సర్వీసులను తొలగిస్తానంటూ వేధిస్తున్నాడని రైతులు విజిలెన్స్ అధికారులకు నోటి మాట ద్వారా తెలుపుగా విజిలెన్స్ అదికారులు వీరి మాటలను రికార్డు చేసుకుని నివేధికను ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పి నేటికి నెల రోజులు దాటిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుంటే విద్యుత్ లైన్‌మెన్లు ఇలా రైతులను వేధిస్తూ, వారిని సతాయించి డబ్బులను గుంజుతూ తమ పబ్బం గడుపుకోవడం చూస్తే లైన్‌మెన్‌లు ఎలాంటి వారనేది అందరికి తేటతెల్లమవుతోంది.. ఈలాంటి అక్రమ, అవినీతిపరులైన లైన్‌మెన్‌లను తొలగించి రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం అధికారులకు ఉంది..మరీ ఈ విచారణలో ఏమి జరుగుతుందో లైన్‌మెన్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

**అవినీతి లైన్‌మెన్‌పై నియోజకవర్గ అధికారి ఆశీస్సులు..?:-**

అవినీతి పాల్పడినట్లు విజిలెన్స్ అధికారులు నివేధికలను తయారు చేసి ట్రాన్స్‌కో ఉన్నతాధికారులకు పంపినా నేటి వరకు ఆ లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.. తనకు నియోజకవర్గ స్థాయి ట్రాన్స్‌కో అధికారి ఆశీస్సులు ఉన్నాయని తనను ఎవరు ఏమి చేసుకోలేరని రైతులతో అంటున్నట్లు వారు వాపోయారు.. ఈలాంటి అవినీతి పరుడైన లైన్‌మెన్‌కు పైఅధికారి అండ ఉందేమోనని అనుమానం కలుగుతుందని రైతులు గుసగుసలాడుతున్నారు.. విచారణలో బయటపడ్డ విషయాలను వెలికితీయకుండా పైఅధికారి అండగా నిలవడం ఎంతవరకు సమాంజసమని పలు విమర్శలు వినిపిస్తున్నాయి..పైఅధికారి పేరు వాడుకుంటూ అధికారికి చెడ్డపేరు తీసుకొస్తున్న లైన్‌మెన్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు..

# అవయవాలు దానం చేద్దాం ప్రాణాలు కాపాడుదాం

## - ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

**కర్నూలు విద్య, నవంబరు 27, ప్రభాతవార్త:** అవయవాలు దానంచేసి ప్రాణాలు కాపాడాలని ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ బి వై రామయ్యలు అన్నారు. జాతీయ అవయవదినోత్సవాన్ని పురష్కరించుకొని కిమ్స్ అసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని మేయర్, ఎమ్మెల్యేలు ప్రారంభిచారు. రాజ్ విహార్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేరుకొని సునైనా హాల్ అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు, ఇతర ప్రమాదాలు చోటుచేసుకొని అనేక మంది బ్రెయిన్ డెత్ అవుతున్నారని ఆ సమయంలో అవయవాలు మార్పిడి జరిగితే వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో జీవన్‌ధాన్ ద్వారా అవయవాలు మార్పిడి జరుగుతుందని ప్రతిఒక్కరు అలోచించి జీవన్‌ధాన్‌లో పేర్లు నమోదుచేసుకోవాలన్నారు. కార్యక్రమంఒ కిమ్స్ ఆసుపత్రి డాక్టర్లు, యూరాలజిస్టు డా.మనోజ్‌కుమార్, నెఫ్రాలజిస్టు డా.అనంతరావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొనారు.



# వికేంద్రీకరణ తోనే రాష్ట్రాభివృద్ది

## - బైరెడ్డి సిద్దార్థరెడ్డి



**నందికొట్కూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రం అన్ని విధాల అభివృద్ది చెందాలంటే వికేంద్రీకరణ తోనే సాధ్యమవుతుందని శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోలుబంక్(నయారా)ను సిద్దార్థరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు మూడు ప్రాంతాలలో మూడు రాజధానులు ఉండాలని అప్పుడే పరిపాలన సౌలభ్యం ఉంటుందని, మా ప్రభుత్వం స్థిర నిర్ణయంతో ఉందని, రాయలసీమలో రాజధాని ఉండాలనేది జిల్లా ప్రజల అకాంక్ష, చంద్రబాబు అమరావతి రాజధానిగా ఉండాలని, కర్నూలులో బెంచి ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పి అనంతరం ఆ ఊసేలేదన్నారు. ఒకే రాజధాని ఉండాలని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని గతంలో చంద్రబాబుకు జిల్లాలో రెండు సీట్లు వచ్చాయని ఈ సారి అవికూడ రావని ఆయన ఎద్దేవ చేశారు. సి.యం.జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, వచ్చే ఎన్నికలలో 175 సీట్లు సాధించడం ఖాయమన్నారు. చంద్రబాబు కర్నూలు పర్యటనలో ప్రజలు స్వచ్ఛంధంగా రాలేదని డబ్బులు, మద్యం ఇస్తే వచ్చారని, దానిని చూచి చంద్రబాబు పొంగిపోతున్నారని, రైతులకు అన్ని విధాల తోడ్పాటు అంధిస్తున్న సి.యం.ను వారు మరువరని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అమరావతి రాజధాని కంటే కర్నూలు రాజధాని ఉండాలని అనిపిస్తుందని కర్నూలుకు వచ్చినపుడు చెప్పాడని ఇలాంటి రెండు నాల్కల ధోరణిని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామక్రిష్ణారెడ్డి, కౌన్సిలర్లు హామీద్‌మియ్య, చాంద్‌బాష, నాయబ్, అల్లూరి క్రిష్ణ, వైకాపా నాయకుఉ పి.రమేష్, బ్రహ్మయయయ, శ్రీకాంత్, చింతావిజ్జి తదితరులలు పాల్గొన్నారు.

# తపాల ఉద్యోగుల ఫెడరేషన్ జాతీయ కార్యదర్శిగా కోసిగి చంద్రశేఖర్..

**కోసిగి, నవంబరు 27, ప్రభాతవార్త :** భారతీయ గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం(జిడిఎఫ్) జాతీయ కార్యదర్శిగా కోసిగి పోస్టాఫీస్‌లో విధులు నిర్వర్తిస్తున్న డి.చంద్రశేఖర్‌ను ఆదివారం అయోధ్య నగరంలో జరిగిన జాతీయ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. గత మూడు రోజులుగా అయోధ్య నగరం హిందుధంలో జరుగుతున్న జాతీయ స్థాయి గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం మహాసభలలో కర్నూలు జిల్లా కోసిగికి చెందిన చంద్రశేఖర్‌ను జాతీయ కార్యదర్శిగా ఎంపిక చేసారు..అయోధ్యలో జరిగిన మహాసభలకు అయోధ్య పార్లమెంట్ సభ్యులు సింగ్లీ, జాతీయ తపాల ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు అనంతపాల్, సంతోష్‌కుమార్, సిహెచ్ వెంకయ్యలు ముఖ్య అతిధులుగా పాల్గొని కేంద్ర కమిటిని, జాతీయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. జాతీయ స్థాయి ఉద్యోగి(జిడియస్)గా పనిచేస్తున్న ఈయన తమ సంఘానికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో స్థానం కల్పించి ప్రస్తుతం జాతీయస్థాయిలో ఉండే తపాల ఉద్యోగులు, నాయకులు కలసి జాతీయస్థాయి సంఘం కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు తపాల ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలపై శక్తి వంచన లేకుండా పరిష్కారానికి కృషి చేస్తానని, జిడియస్ సమస్యలు కోసం ఎంతదాకైనా పోరాడుతామన్నారు..గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్ ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ తపాల ఉద్యోగుల సంఘం నాయకులు, 29 రాష్ట్రాలకు చెందిన తపాల ఉద్యోగుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



తపాల ఉద్యోగుల మహాసభల సందర్భంగా కోసిగికి చెందిన చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నట్లు, గత కొన్ని సంవత్సరాలుగా కోసిగి పోస్టాఫీస్‌లో గ్రామీణ తపాల

# ఆర్టీసి డ్రైవర్ కుటుంబాన్ని పరిమర్శించిన శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



**జూపాడుబంగ్లా ,నవంబర్ 27 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామానికి చెందిన ఆర్టీసి డ్రైవర్ గొల్ల వెంకటరమణ శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న శాప్ చైర్మెన్, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదివారం మండ్లెం గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రమణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి సభ్యులు పోచా జగదీశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షులు తోకల కృష్ణారెడ్డి, కన్వీనర్ నాగార్జున రెడ్డి, వైకాపా నాయకులు రమేష్‌రెడ్డి, నరసింహ యాదవ్,సుంకన్న, మద్దిలేటిరెడ్డి, గోపాల్‌రెడ్డి, తరణ్ కుమార్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, గంగాధరరెడ్డి,సోషయల్ మీడియా మండల కన్వీనర్ రజక ఆనంద్, కుమ్మరి ఉశేన్, సురేంద్రారెడ్డి, యుగంధర్‌రెడ్డి,తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు




**కర్నూలు విద్య, నవంబరు 27, ప్రభాతవార్త:** 75వ సంవత్సర ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు కర్నూలు గ్రూప్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌సిసి అత్యున్నత ప్రతిభ కనబరిచిన పూర్వ ఎన్‌సిసి విద్యార్థులను అహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కర్నూలు ఎన్‌సిసి గ్రూప్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు వహిస్తున్న కల్నల్ రవి మాట్లాడుతూ ఎన్‌సిసి పూర్వ విద్యార్థుల అసోసియేషన్ విద్యార్థులు అందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని 2019లో భారత ప్రధాని నరేంద్రమోధీ గారు మొట్టమొదటిగా తన సభ్యతా ్వని ్ల తీసుకుంటూ మొదలుపెట్టారన్నారు. ఈసందర్భంగా కర్నూలు హెడ్ క్వార్టర్స్ తరుపున ముగ్గురు ప్రముఖులను గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు. ఈముగ్గురు కూడ ఎన్‌సిసి పూర్వ విద్యార్థులు ఈసందర్భంగా రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో 28 ఆంధ్రబెటాలియన్ కమాండింగ్ అఫీసర్ కర్నల్ అక్షయమాతూర్,9 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అఫీసర్ కర్నల్ కాలే సురేష్ అలాగే ఇతర ఎన్‌సిసి అధికారులతో పాటు సిల్వర్ జూబ్లి కళాశాల ఎఎన్ఓ డాక్టరు, పూర్వ ఎన్‌సిసి విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణరామస్వామి దేవాలయానికి భూమిపూజ



**బండిఆత్మకూరు, నవంబరు 27, ప్రభాతవార్త:** మండలంలోని కాకనూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించదలిచిన కళ్యాణరామస్వామి దేవాలయానికి ఆదివారం శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి భూమి పూజచేశారు. ఈదేవాలయాన్ని గ్రామస్థులందరు కలిసి నిర్మించదలిచారు. తిరుమల తిరుపతి దేవస్థానం దేవాలయ నిర్మాణానికి తోడ్పాటుగా రూ.10 లక్షలు ఇవ్వడానికి ముందుకు వచ్చారని దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త దేరెడ్డి పరమేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిపి దేసు వెంకటరామిరెడ్డి, సర్పంచ్ పరమేశ్వర్‌రెడ్డి, జక్కం శివారెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి

## - అభినందించిన ఉపాధ్యాయులు

**మాధవరం(మంత్రాలయం),నవంబర్ 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పిఈటి రాజశేఖర్ ఆదివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మాధవరం గ్రామానికి చెందిన 10వ తరగతి చదువుతున్న నూర్‌భాషా అనే విద్యార్థి ఇటీవల జరిగిన జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో తమ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతీఫ్,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



# మహానందీశ్వరుని సన్నిధిలో సినీనటుడు



**నంద్యాల, నవంబరు 27, ప్రభాతవార్త:** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం సినీనటుడు శరత్‌బాబు వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయఅధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలంకార మండపంలో వేదపండితుల అశీర్వవచనాలు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అర్జునశర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్ హరినాథ్, సబ్బయ్యశర్మ, రఘుశర్మ తదితరులున్నారు.

# అంధకారంలో చిన్నాసుపత్రి ప్రాంతం

**నంద్యాల హాస్పటల్, నవంబరు 27, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధిలైట్లు లేక అంధకారంలో మగ్గుతున్నాయి. పట్టణంలోని 40 వార్డు చిన్నాసుపత్రి ప్రాంతంలో వీధి దీపాలు వెలుగక 20 రోజులు దాటినా ఏ అధికారి పట్టించుకోవడం లేదని ప్రాంత ప్రజలువాపోతున్నారు. అసలే చిన్నాసుపత్రి ప్రాంతం చీకటిగా ఉండడంతో విషపురుగులకు నిలయంగా మారిందని పిల్లలు, వృద్దులు ఆప్రాంతంలో మీదుగా వెళ్లాలంటే అందోళన వ్యక్తంచేస్తున్నారు. చిన్నాసుపత్రిలో వైద్యులు లేక పేద ప్రజలకు వైద్యం అందడం లేదని ప్రతిపక్ష నాయకులు గతంలో అరోపించారు. ఈప్రాంత ప్రజలు చీకటిలో మగ్గుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. సమస్యలుపరిస్కరించాలని ప్రజలు



# శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్27,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

# రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే

**ఓర్వకల్, నవంబర్27, ప్రభాతవార్త ;** పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో పొలాలకు రోడ్డు లేని కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఎంపీ నిధుల నుంచి రూ.50 లక్షలను విడుదల చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ సర్పంచ్ శకుంతలమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, ఎంపీటీసీ దేవదానం, వైసీపీ నాయులు యాళ్ల శేఖర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, రామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# తీగల వంతెన స్థానములో బ్రిజ్జి,కం బ్యారేజి నిర్మించండి : కామని

**కోవెలకుంట్ల, నవంబరు 27,ప్రభాతవార్త :** అంద్రా, తెలంగాణా రాష్ట్రాల మధ్య నిర్మిస్తున్న తీగల వంతెన స్థానములో బ్రిడ్జికం బ్యారేజి నిర్మించాలని రాయలసీమ జాయింట్ యాక్షన్ కమిటి కోఆర్డినేటరు కామని.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. అదివారము ఎపిలోని నంద్యాల జిల్లా కోవెలకుంట్ల పట్టణంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణములో భాగంగా అంద్రా తెలంగాణా రాష్ట్రాల మద్యన కృష్ణా నదిపై నిర్మిస్తున్న అందమైన తీగల వంతెన బదులుగా రెండుఏ రాష్ట్రాల మరీ ముఖ్యంగా రాయలసీమ దాహార్తీని శాశ్వతముగా నివారించే బ్రిడ్జి కం బ్యారేజి నిర్మించమని అయన అన్నారు,.నూరేళ్ల కిందటనే ప్రతి పాదనలో వుండి శ్రీబాగ ఒడంబడికలో ప్రతిపాదించబడి అ తర్వాత అర్టిడిఈ సుబ్బారాయుడు సర్ ప్రతిపాదనతో దివంగత మమానేత డాక్టరు వైయస అర్ రాజశేకరరెడ్డి అమోదించి నిర్మాణ ప్రతిఎపాదన ను తయారు చేయ్యమని సంబదిత అదికారులకు అదేశాలు జారీ చేయ్యడము అ తర్వాత అయన స్వర్గస్తులు కావడము తదుపరి ఎవ్వరు పట్టించేకోక పోవడము దీనికి తోడు రాష్ట్రం విడిపోవడము ఇవన్నీ రాయలసీమకు శాపముగా తయారు అయిందన్నారు. ఇప్పుడు అదృష్టము కొద్ది కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణముంలో బాగంగా167జాతీయ రహదారి తెలంగానలోని కల్వకుర్తినుండి మన అంద్ర రాయలసీమలోని కల్వకుర్తి మీదుగా నంద్యాల కోవెలకుంట్ల జమ్మలమడుగు వరకూ నాల్గు లైనుల రహదారిని నిర్మించడానాకి అనుమతులునిదులు మంజూరు చేశారు.ఈ రహదారి నిర్మాణములో బాగంగా కష్ణానదిపై ఒక అందమైన తీగల వంతెననేఉ నిర్మిస్తామని కేంద్రము ప్రకటించడము అనందించ దగ్గ విషయమన్నారు అయితే కేంద్ర రహదారులశాక మంత్రి గడ్కిరీ మన రెండు రాష్ట్రాల సియంలు జగన,కెసిఅర్ గార్లతో చర్చించి అ తీగల వంతెన స్థానములో బ్రిడ్జి కంబ్యారేజిని నిరి ్మంచి రెండు రాష్ట్రాల నీటి ఎద్దడిని తీర్చమని కోరారు అలాగే సముద్రములోకి పోయే నీటిని సద్వినినియోగము చెయ్యమని కోరారు.ఉమ్మడి రాష్ట్రంగా వున్నపుడు వైయస అర్ హాయంలోనిర్మిణము కావల్సిన సిద్దేశ్వరము అలుగు నిర్మాణముజరుగ లేదు.ఇప్పుడు అదృష్టంకొద్ది కేంద్రముకొద్ది కేంద్రాన్ని ఒప్పించి ఇరురాష్ట్రాలు ఒప్పుకుని కేంద్రం తన ఖర్చుతో బ్రిడ్జి కంబ్యారేజిని నిర్మింప చేసుకుంటే ఇరు రాష్ట్రాలకు నీటి ఎద్దడిని పోగొట్టుకున్నట్లు అవుతుందని అవాబావాన్ని వ్యక్తం చేశారు.సముద్రములోకి ప్రలి ఏట పోయే 800నుండి 1000టియంసిల నీటిని సద్వినియోగము చేసుకుంటూ అంద్రా ,తెలంగాణ రాష్ట్రాలు తమకు కావల్సినన్ని నీటినివాడుకుంటూ దతర్బిక్షప్రాంతాలకు క్షమంగా సశ్యశామలము చేసుకోవచ్చని వేణుగోపాల్‌రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అదినేతలను కోరారు.రాయలసీమ కూడా అ దేశంలోని బాగమేని ఈ విషాయిన్న ముగ్గరు నేతలు గర్తుంచికొని పెద్ద మనస్సుతో ఇంతకుమించి మంచి అవకాశము మళ్లీ ఎప్పుడు రాదురాబోదు కాబట్టి తీగుల వంతెన స్థానములో బ్రిడ్జికంబ్యారేజి నిర్మించి సీమ బాగోగులు చూసిన వారవుతారని విజ్ఞప్తి చేశారు.



# జాతి వైరం మరిచి కోతి పిల్లకు కన్నబిడ్డాలా పాలు ఇస్తున్న శునకం

**జూపాడుబంగ్లా ,నవంబర్ 27 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ గ్రామ సమీపంలోని ఖాజావలి డాబా వద్ద ఓ కుక్క కోతిపిల్ల బాగోగులు చూసుకుంటూ అందరి దృష్టినీ ఆకర్షించింది. జాతి వైరం మరిచి ఆడకుక్క కోతిపిల్లకు పాలు ఇవ్వడాన్ని ప్రభావార్త గుర్తించి తన సెల్‌లో ఫోటోలు క్లిక్‌మనిపించింది. కోతి పిల్లకు ఆ శునకం పాలు ఇచ్చి తల్లిలా వ్యవహరించింది. సమాజంలో కొంత మంది మనుషులు వావివరుసలు మరిచి ఇష్టానుసారంగ వ్యవహరిస్తున్న ఈ రోజుల్లో కోతిపిల్లకు శునకం తల్లిలా వ్యవహరించి అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. వివిధ జాతులకు సంబందించిన జంతువులు వేరే జాతికి చెందిన ప్రాణులతో జీవనం కొనసాగిస్తూ మూగజీవాలు మానవాళికి గుణపాఠం చెబుతున్నాయి.



# ప్రమాదం అంచున జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం

**నందికొట్కూరు,నవంబర్ 27,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న ఓ గది పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలుతుందోనని ప్రిన్సిపల్ కార్యాలయం సిబ్బంది, అధ్యాపకులు తీవ్ర ఆంధోళన చెందుతున్నారు. వరండా మెత్తు కిందికి వాలి వ్రేలాడుతుండడంతో ఏ క్షణంలో కూలుతుందో తెలియని పరిస్థితి. పక్కనే ఉన్న గదిలో ప్రిన్సిపల్ బిక్కు బిక్కు మంటు తన విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవలే ప్రభుత్వం నాడు-నేడు కింద రూ.90 లక్షలు మంజూరు చేసింది. అయితే అవి కేవలం చిన్న చిన్న మరమ్మత్తులకు మా త్రమే ఇచ్చినట్లుగా అధికారులు చెబుతున్నారు. అదే కళాశాలలో కూలేందుకు సిద్దంగా ఉన్న గది నిర్మాణం చేపట్టక పోవడం విశేషం. కూలేందుకు సిద్దంగా ఉన్న గది సమీపంలో నిత్యం విద్యార్థులు అక్కడే క్రికెట్ తదితర ఆటలు ఆడుతు వుంటారు. క్రికెట్ బాలు, బాస్కెట్ బాలు ఆడే సమయంలో బంతులు ఆగదిలో పడుతుంటాయి, వాటిని తెచ్చుకునేందుకు విద్యార్థులు శిథిలమైన భవనంలోకి వెళుతుంటారు. ఏదైన జరగకూడనిది ఎవరు భాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైన అధికారులు, పాలకులు స్పంధించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

**ఆ భవనం మా పరిధిలోకి రాదు ఏఇ.:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి శిథిలమైన గది ఉన్నది వాస్తమేనని అయితే అది మా పరిధిలోకి రాదని పి.ఆర్. పరిధిలోకి వస్తుందని ఎస్ఎస్.ఎ.ఏ.ఇ. రమేష్ తెలిపారు. కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ రాత పూర్వకంగా పి.ఆర్.శాఖకు తెలిపాలని అప్పుడు వారు భవనం గురించి ఇచ్చే నివేదిక ఆధారంగా మేము భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేస్తామని ఏ.ఇ.తెలిపారు.

